A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 83 గురువారంసెప్టెంబర్ 28- 2023 పేజీలు 4. వేల :4 /

# జెమిలి ఎన్నికలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..?

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 27:

జెమిలి ఎన్నికలు గత కొన్నేళ్లుగా వినిపిస్తున్న మాట. దేశవ్యాప్తంగా సార్వత్రికలతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరపాలన్నదే జెమిని ఎన్నికల ముఖ్య ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ గత కొంతకాలంగా జమిలీ ఎన్నికల అంశాన్ని తరచూ లేవనెత్తుతూ వచ్చారు. లోక్సభ తో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని బలమైన వాదనను తెరపైకి తెచ్చారు. అయితే ఈ ప్రతిపాదన కీలక దశకు చేరుకుంది. ప్రస్తుతం లా కమిషన్కు సిఫార్సు చేశారు. ఈ ప్రతిపాదన అమలు చేయి దగ్గర రోడ్డు మ్యాప్ తయారు చేయాలని న్యాయ కమిషన్ ను కోరారు. ఈ మేరకు లా కమిషన్ సైతం జమిలీ ఎన్నికల వైపు మొగ్గు చూపునట్లు సమాచారం. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీ ఎత్తున ప్రజాధనం, సమయం ఆదా అవుతాయని.. పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని భావిస్తోంది. ఈరోజు ఢిల్లీలో లా కమిషన్ భేటీ అవుతోంది. జమిలి తో పాటు అప్పగించిన మరో రెండు అంశాల పైన తుది నివేదికను ఖరారు చేయనుంది.

జమిలీ ఎన్నికల వైపు మొగ్గు చూపుతున్న కేంద్రం ఇప్పటికే మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ కమిటీ ఒకసారి భేటీ అయింది. తదుపరి భేటీలో రాజకీయ పార్టీలు, లా కమిషన్ను తమ అభిప్రాయాలు చెప్పేందుకు ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో లా కమిషన్ జమిలి ఎన్నికలపై ఇవ్వబోతున్న నివేదిక కీలకంగా మారింది. ఈ నివేదికలో లా కమిషన్ పలు కీలక సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది. 2024, 2029 లో జమిలీ తరహాలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్రానికి నివేదించినట్లు సమాచారం. అటు దేశవ్యాప్తంగా ఎన్నికలు ఎలా నిర్వహించాలో అన్నదానిపై, షెడ్యూల్ పై కీలక సలహాలు, సూచనలుఇవ్వనున్నట్లు సమాచారం.

జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి లా కమిషన్ భేటీ కీలకమని తెలుస్తోంది. ఈ భేటీ తర్వాత కేంద్ర న్యాయ శాఖకు ఈ రిపోర్టు పంపనున్నట్లు సమాచారం. 2018లో జస్టిస్ బిఎస్ చౌహాన్ నేతృత్వంలోని 21వ లా కమిషన్ ముసాయిదా నివేదికలో ' ఒకే దేశం, ఒకే ఎన్నికలు ' ఆలోచనకు బీజం పడింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సైతం జమిలీ పై సీరియస్ గా ఆలోచిస్తున్న వేళ.. ఈరోజు తాజాగా లా కమిషన్ చైర్మన్ రీతూరాజ్ అవస్తి నేతృత్వంలో కీలక భేటీలో దేశానికి జమిలీ ఎన్నికల శ్రేయస్కరమని ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల అభిప్రాయాలు సైతం కీలకం కానున్నాయి. అయితే అంతకంటే ముందే తీసుకోవలసిన, పరిగణించాల్సిన అంశాలు సానుకూలంగా ఉండడం శుభ సూచకంగా తెలుస్తోంది.

BJP

# చంద్రబాబుకు సుప్రీంకోర్టులో చుక్కెదురు!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 27: టిడిపి అధినేత చంద్రబాబు కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబు సుప్రీంకోర్టు దాఖలు చేసుకున్న పిటిషన్ల పై విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది. కేసు విచారణకు రాగానే న్యాయమూర్తి భట్టి ఈ కేసు విచారణకు సుముఖత వ్యక్తం చేయలేదు. నాట్ బిఫోర్ మీ అంటూ నిరాసక్తత వ్యక్తం చేసారు. దీంతో, చంద్రబాబు తరపు న్యాయవాది హరీష్ సాల్వే ఈ కేసును వెంటనే విచారణకు స్వీకరించాలని కోరారు. ఈ సమయంలో మరో న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా జోక్యం చేసుకొని తన సహచర న్యాయమూర్తి భట్టి సుముఖంగా లేకపోవటంతో ఈ కేసును మరో బెంచ్ కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు.

తెలుగు దేశం అధినేత చంద్రబాబుకు సుప్రీంకోర్టులో బుధవారం ఎలాంటి రిలీఫ్ రాలేదు. కేసు విచారణకు వస్తూనే ద్విసభ్య ధర్మాసనం బెంచ్ విచారణకు విముఖత వ్యక్తం చేసింది. దీంతో, మరో బెంచ్ కు బదిలీ చేస్తూ నిర్ణయం ప్రకటించింది. దీంతో, చంద్రబాబు తరపు న్యాయవాదులు కేసు వెంటనే విచారించాలని కోరుతూ అభ్యర్దించినా సాధ్యం కాలేదు. ఆ వెంటనే చంద్రబాబు తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ముందు ఈ కేసు మెన్షన్ కు ప్రయత్నం చేస్తున్నారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్2వ తేదీ వరకు కోర్టుకు సెలవులు కావటంతో..వచ్చే నెల 3వ తేదీ తరువాతనే సుప్రీంలో ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది

# హైకోర్టులో లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 27:

ఏపీ హైకోర్టులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం ముందస్తు బిఎల్ పిటిషన్ దాఖలు చేశారు. అమరావతి రాజధాని ఇన్నర్ రింగ్రోడ్ కేసులో ఏ 14 ఏపీ సిఐడి చేర్చింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబును ఏ1 గా ఏపీ సీఐడీ చేర్చింది. అయితే ఇదే కేసులో నారా లోకేష్ ను ఏ 14 గా చేరుస్తూ సీఐడీ అధికారులు కోర్టులో ఈ నెల 26న మెమో దాఖలు చేశారు. ఈ నెల 29వ తేదీన రాత్రి ఎనిమిది గంటల సమయంలో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి యువగళం పాదయాత్రను తిరిగి ప్రారంభించాలని లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. ఈ తరుణంలో ఏపీ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో లోకేష్ ను ఏ 14గా సీఐడీ చేర్చింది.దీంతో ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టులో లోకేష్ పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు అరెస్టైన తర్వాత ఢిల్లీకి వెళ్లిన లోకేష్ అక్కడే ఉన్నారు. కాగా, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ లో మార్పులు చేయడంలో లోకేష్ చక్రం తిప్పారని సీఐడీ ఆరోపణలు చేసింది. తమకు సంబంధించిన వారికి ప్రయోజనం కల్గించేలా ప్రయత్నాలు చేశారని సీఐడీ అభియోగాలు మోపింది. లింగమనేని రమేష్ భూములకు ప్రయోజనం కలిగేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని సీఐడీ ఆరోపణలు చేసింది. ఈ కేసులో తన పేరును చేర్చడంపై లోకేష్ మండిపడ్డారు.

కోర్టు జడ్జీలను దూషించిన కేసులో.. మీడియాకు నోటీసులు

కానీ ఎన్ని అక్రమ కేసులు బనాయించినా పాదయాత్ర చేసి తీరుతానని స్పష్టం చేశారు. దీంట్లో భాగంగానే తన పాదయాత్ర కొనసాగించేందుకు..మరోపక్క తండ్రి బెయిల్ వంటి వ్యవహారాలు చూసుకోవాలంటే తాను అరెస్ట్ అవ్వకూడదనే ఆలోచనతో లోకేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే కేసులో %లా%-1గా ఉన్న చంద్రబాబు ఇప్పటికే బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.ఇటువంటి పరిణామాల మధ్య లోకేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

# సర్వేలన్నీ జగన్‌కు అనుకూలమేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 27:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సంఘ గ్రామానికి సిద్ధమయ్యారా?175 గెలిపే లక్ష్యంగా ఉన్న ఆయన ఇకపై వేసే ప్రతి అడుగు కీలకమని భావిస్తున్నారా? అంటే అవుననే సమాధానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎన్నికల ముందు వ్యూహాత్మకంగా టీడీపీకి చెక్ పెట్టడంలో వైఎస్ జగన్ సక్సస్ సాధించారు. ఇక సొంత పార్టీని తిరుగులేని విధంగా నిలపాలని ఆయన భావిస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో భాగంగా మరోసారి వైనాట్ 175 టార్గెట్ ను స్పష్టం చేశారు.

ఈ ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం సాధించడమే వైసీపీ లక్ష్యమని చెప్తూ.. గట్టిగా ప్రయత్నిస్తే లక్ష్యాన్ని చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం సర్వేలన్నీ తమకే అనుకూలంగా ఉన్నాయని కూడా ఆయన అన్నారు.

ఇక సీట్ల కేటాయింపుపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి చాలమందికి సీట్ల దక్కకపోవచ్చని సర్వేల ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుందని స్పష్టం చేశారు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి. దీంతో సొంత పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలలోనే కలవరం




మొదలైనట్లు తెలుస్తోంది. జగన్ చేయించిన అంతర్గత సర్వేలో ఇప్పటికే కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజాగ్రహం ఉన్నట్లు నివేధికలు వచ్చాయట.

దాంతో వారందరిని పక్కన పెట్టి కొత్తవారికి అవకాశం ఇచ్చే ఆలోచనలో జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. అటు ఆయన పాలనపై కూడా సర్వే నిర్వహించగా సానుకూల స్పందనే వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే మరోసారి వైనాట్ 175 నినాదం ఎత్తుకున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే కొన్ని జాతీయ సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేలలో జగన్ పాలన పట్ల నేటిగివ్ రిపోర్ట్స్ కూడా వచ్చాయి. దీంతో అసలు జగన్ విషయంలో సర్వేలు ఎలా తేల్చబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనప్పటికి సర్వేల ఆధారంగానే ముందుకు వెలుతున్న వైఎస్ జగన్ కు ఈసారి ఏపీ ప్రజలు ఎలాంటి తీర్పును ఇస్తారో చూడాలి.

# ప్రజల వినతులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించండి.

## -మండల స్థాయి స్పందనకు 672 దరఖాస్తులు. -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి బనగాన పల్లె సెప్టెంబర్ 27:
ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత నిచ్చి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మండల స్థాయి, సచివాలయ స్థాయి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం బనగానపల్లి ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో స్వీకరించిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తును తిరిష్కరించకుండా నిర్ణీత కాల పరిమితిలోగా ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని సంబంధిత మండల స్థాయి, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పరిష్కరించలేని పక్షంలో వున్న నిబంధనలను అర్జీదారులకు సవివరంగా తెలియజేసి సంతృప్తి చెందే స్థాయిలో ఎండార్స్ చేసి ఇవ్వాలన్నారు. బనగానపల్లె మండలం లో ఇళ్ల పట్టాలు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బియాండ్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. ప్రతిరోజు 3 నుండి 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు సూచించిన మూడు రిజిస్టర్ లలో సమస్యలను నమోదు చేయాలన్నారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన విచారణ జరిపి నివేదికలు పంపాలని జెసి ఆదేశించారు. బనగానపల్లి మండల స్థాయి స్పందనకు 672 కి పైగా దరఖాస్తులు వచ్చాయని వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.
మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు
1) బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం తాండా గ్రామ కాపురస్తురాలు రత్నాభాయికి సలాం అలియాబాద్ గ్రామంలో సర్వే నంబర్ 30లో 3.60 సెంట్లు కలదని.... ఆ భూమిలో వైఎస్ఆర్ జలకళ కింద బోరు బావి వేసుకున్నానని, కరెంట్ కొరకు వోల్టా సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) బనగానపల్లె మండలం యాగంటిపల్లే గ్రామ వాస్తవ్యుడు మద్దిలేటి తనకు రెండు కాళ్ళు లేని కారణంగా వికలాంగ పెన్షన్ వచ్చేదని... ప్రస్తుతం నా కుమారునికి కాంట్రాక్ట్ బేసిస్ కింద ఉద్యోగం ఉన్నందువల్ల నా పెన్షన్ తొలగించారని... కావున నా మీద దయవుంచి నాకు వికలాంగ పెన్షన్ మంజూరు చేస్తారని



కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) బనగానపల్లె మండలం యాగంటిపల్లే గ్రామ కాపురస్తురాలు లక్ష్మీదేవి తన కుమారునికి పుట్టుకతో చేవి లేదని... సదరన్ క్యాంపులో 30% మాత్రమే సర్టిఫికేట్ ఇచ్చారని... నా కుమారునికి ఇచ్చిన ఐడి నంబరును డిలీట్ చేయవలసినదిగా కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

### - 15వ రోజు దీక్షల్లో పాల్గొన్న రజక సంఘం నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 15వ రోజు బుధవారం రజక సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్లో రెండు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి పొందారని, ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారని, జగన్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు.
అనంతరం ధీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి,మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.
15 వ రోజు ధీక్షలో కూర్చున్న రజక సంఘం నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల



శ్రీరాములు,రాము,తిమ్మయ్య,రోశన్న,తిరుపాలు,వెంకట క్రిష్ణ, కుమార్,జయన్న,శ్రీదేవి,రమణ,శ్రీను,టీడీపీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# కరెంట్ చార్జీలు తగ్గించకపోతే సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు రంగనాయుడు, రమేష్ బాబు
రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గించాలని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, ప్రజా ఉద్యమాలపై పోలీసుల నిర్బంధాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపుమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ,సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఘనంగా భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు.



ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం సెప్టెంబర్ 27:
శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ నందు కామ్రేడ్ భగత్ సింగ్ 116.వ జయంతి సందర్భంగా రింగ్ పార్క్ సెంటర్ నందు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు లేసి నివాళి అర్పించారు మరియు జెండా ఆవిష్కరణ ఆనంతరం జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మరియు మండల అధ్యక్షుడు ఏ బెనర్ వారు మాట్లాడుతూ.కామ్రేడ్. భగత్ సింగ్ గారు పంజాబ్ రాష్ట్రంలో ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907,సెప్టెంబరు 27 జన్మించారని చిన్న వయసులో భారతదేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేశారని భారతదేశ విముక్తి కోసం తమ ప్రాణాల్ని. త్యాగం చేసినవారిలో కామ్రేడ్.భగత్ సింగ్ రాజుగురు సుఖదేవులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశ ప్రజలవిముక్తి కోసం అమరులయ్యారని. 75 వసంతల స్వాతంత్ర భారతదేశంలో ఎన్నో ప్రభుత్వాలు పాలించిన అమరులైన వారి త్యాగం వెలకట్టలేదని సాహిద్ కామ్రేడ్. భగత్ సింగ్ గారి 116వ జయంతి సందర్భంగా వారిని కొనియాడారు నేటి పాలకులు స్వతంత్ర ఫలాలని హక్కులను కాలరాసే విధంగా సామ్రాజ్యవాదపు దేశాలకు పాలకులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మతోన్మాదాలను రెచ్చే కొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు పోరాటాలోభగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు కొమరం భీం వీరి ఆశయ సాధనగా వారు సాధించిన భారత రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోవాలని ప్రజలుకు పిలుపునియడం జరిగింది.

## పేద ప్రజల ఇల్లు వారి పేరు మీదనే రిజిస్టర్ చేయాలని ప్రధానమంత్రి కార్యాలయం ఆదేశాలు జారి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇల్లులను వారికే రిజిస్టర్లు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ .బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇల్లులను వారికే రిజిస్టర్లు చేయవలసిందిగా నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత వేసినటువంటి స్పందించిన ప్రధానమంత్రి మోడీ ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ గారికి ఆదేశాలు జారీ చేయడం అయినది ఈ విషయమై నవజ్యోతి హ్యూమన్ రైట్స్ ఆఫీస్ దగ్గర మరియు ఇస్లాంపేట పేద ప్రజల సమక్షంలో ఈ విషయాలను నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత తెలియజేస్తూ ఎవరు కూడా బలవన్ మరణాలకు పాల్పడవద్దు కచ్చితంగా మీ ఇల్లులు మీకే రిజిస్టర్లు అవుతాయి అని
మీకు అండగా ఎల్లప్పుడూ నవజ్యోతి హ్యూమన్ రైట్స్ ఉంటుంది అని అధినేత పల్ల బాలమద్దిలేటి మీడియా ముఖంగా తెలియజేశారు.ఈ సమావేశంలో నంద్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డమాల నాగేంద్ర నంద్యాల డిస్ట్రిక్ట్ ఈసీ మెంబర్ వేల్పుల మేరీనంద్యాల డివిజనల్ నెంబర్లు గోసుల శాంతమ్మ దేవుని ఇంటి మోహన్ నరసింహులు రాందాసు మార్గరెట్ సారమ్మ మౌనిక రంగమ్మ వేల్పుల సామన్న బండారు దేవదానం తదితరులు పాల్గొన్నారు.





# తండ్రీ కొడుకుల ఆట ముగిసింది

### - విజయసాయిరెడ్డి

టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ యువనేత నారా లోకేశ్ లపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి సెటైర్లు వేశారు. యథా తండ్రి.. తథా కొడుకు అని ఆయన ఎద్దేవా చేశారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో లోకేశ్ ఏ14గా ఉన్నారని చెప్పారు. ఢిల్లీలో లాయర్లతో లోకేశ్ భేటీ అవుతున్నారని... వారికి ఒకటి కొంటే మరొకటి ఉచితం అనే స్కీమ్ ను ఆఫర్ చేస్తున్నారని అన్నారు. తండ్రి కేసును తీసుకుంటే, కొడుకు కేసు ఉచితమని ఎద్దేవా చేశారు. తండ్రీ కొడుకుల ఆట ముగిసిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విజయసాయి కామెంట్ చేశారు

# ఏపీ టూరిజం తరఫున అవార్డు తీసుకున్న పాండురంగాపురం సర్పంచ్ డోలావతి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 27: సెప్టెంబర్ 27 బుధవారం నాడు వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఏపీ టూరిజం శాఖ వారు విజయవాడ తుమ్మల పల్లి కళా క్షేత్రం నందు ఆంధ్రప్రదేశ్ సంవత్సరిక టూరిజం ఎక్సెన్స్ అవార్డు 2023ప్రకటించారు.ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామ పంచాయతీ "బెస్ట్ సివిక్ మేనేజ్మెంట్ ఆఫ్ టూరిజం డెస్టినేషన్" పురస్కారాన్ని అందుకుంది. ఈ అవార్డును పర్యాటక శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ఆర్ కె. రోజా చేతుల మీదుగా పాండురంగాపురం సర్పంచ్ శ్రీమతి యర్రబోలు డోలావతి కి అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి మంజుల వాని, డి. మహీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆర్. అంకన్న, డి. రాధ మరియు గ్రామ పెద్దలు వై. ఉమా మహేశ్వర్ రెడ్డి, అప్పి రెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏం తప్పు చేశారని జైల్లో పెట్టారు.?




ఆంధ్ర ప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 27:
చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నారా భువనేశ్వరి సందర్శించారు.
ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ… " చంద్రబాబు ఏ తప్పు చేశారని 19 రోజులుగా జైలులో నిర్బంధించారు. ఇలాంటి విచారణ లేకుండానే నిర్బంధిస్తారా? ఆరోపణల్లో వాస్తవాలు ఏంటో తెలుసుకోరా? అని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆయన ఏం తప్పు చేశారో చెప్పలేకపోయారు... ఈ ఆధారాలు కూడా చూపించలేకపోయారు. ప్రజల మనిషిని జైల్లో నిర్బంధించారు. శాంతియుత నిరసనలను పోలీసులు అడ్డుకుంటున్నారు. లోకేష్ పాదయాత్రను కూడా పలుమార్లు అడ్డుకున్నారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందిన యువత లక్షల సంపాదించుకుంటున్నారు. చేయి చేయి కలిపి చంద్రబాబుకు అండగా నిలుద్దాం" అని భువనేశ్వరి అన్నారు.
చంద్రబాబును జైల్లో వేధింపులకు గురి చేసేందుకే ఆయనను అరెస్టు చేశారని చెప్పారు. సీఎంగా పనిచేసిన వ్యక్తిని రాత్రికి రాత్రి అరెస్టు చేయాల్సినంత అవసరం ప్రభుత్వానికి ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు, ర్యాలీలు చేస్తే అడుగడుగునా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచకాన్ని, కక్ష సాధిపుచ్చర్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతిపై చర్చించడం హాస్యస్పదంగా ఉందని చెప్పారు. ప్రజల్లో చంద్రబాబుకు విశ్వాసం పెరుగుతుంది కాబట్టే వారిని ఎక్కడికక్కడ అణిచివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని భువనేశ్వరి వెల్లడించారు.
గత 45 సంవత్సరాల నుంచి ప్రజల కోసం చంద్రబాబు కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రెండు లక్షల మందికి చంద్రబాబు దారి చూపించారని తెలిపారు. పాడేరు ఏజెన్సీలో కూడా స్కిల్ డెవలప్మెంట్లో వేలాదిమంది శిక్షణ పొందారని చెప్పారు. ఇప్పటివరకు చంద్రబాబు ఏ తప్పు చేసినట్లు రుజువు కాలేదన్నారు. సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు మహిళల అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని చెప్పారు. మహిళలంటే చంద్రబాబుకు నమ్మకమని చెప్పుకొచ్చారు. ఇప్పుడు బయటకు రాని మహిళలు చంద్రబాబు కోసం ఇప్పుడు రోడ్డుపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని భువనేశ్వరి అన్నారు. టీడీపీ కుటుంబ పెద్ద ఆయన చంద్రబాబుని జైల్లో పెట్టారని మండిపడ్డారు.
చంద్రబాబు కోసం శాంతియుతంగా పనిచేస్తున్న మహిళలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సృష్టికి మూలమైన మహిళలను అసభ్యంగా మాట్లాడుతున్నారని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ యువకులం పాదయాత్రలో కూడా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని మైకులు పట్టుకుపోయిన పాదయాత్ర ఆగలేదని అన్నారు. మాజీ ఎంపీ తోట సీతామహాలక్ష్మి ఆసుపత్రిలో ఉంటే హత్య నేరం కేసు పెట్టారన్నారు. రాష్ట్రంలో పోలీసులు ఇష్టారాజ్యంగా పనిచేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సేవ్ డెమోక్రసీ సేవ్ ఆంధ్ర ప్రదేశ్ సత్యమేవ జయతే అంటూ నారా భువనేశ్వరి నినాదాలు చేశారు. త్వరలో చంద్రబాబు బయటకు వస్తారని అవినీతి పాలనను అంతం చేసే సమయం ఆసన్నం అయిందని నారా భువనేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు

# ప్రజాస్వామిక మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ



. , శేరిలింగంపల్లి:
బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో నిర్వహించిన జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగరావు, రవీందర్ ముదిరాజు లతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం, తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడుగా పలుపార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మతో సహా పలువురికి న్యాయవాదిగా సేవలందించి వారి తరఫున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, తన జీవితకాలం కృషి చేసారని తెలిపారు. బహుజన నేతగా దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కిందన్నారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి, మలి దశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి వున్నదని, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వ విద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకున్నామన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో అవార్డులను అందజేస్తూ, చేనేత కార్మికులైన పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, నరేష్, వినయ్, ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు సిఎచ్.భిక్షపతి, కె.ప్రకాష్, డి.అశోక్, పి.శివ శంకర్, వెంకట నరసింహారావు, శంకరయ్య, పి.ఎన్.రాములు, ఎం.రాములు, సిఎచ్.రాములు, మనయ్య, నవీన్, గణేష్, జనార్ధన్, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.



# రసాయనిక ఎరువులు వద్దు జీవా మృత ఎరువులు ముద్దు.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 27:
రసాయనిక ఎరువులు వద్దు జీవామృత ఎరువులు ముద్దు అని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. ఏడవ విడత పొలంబడిలో భాగంగా మండలంలోని బొల్లవరం గ్రామంలో ఘన, ద్రవ జీవామృతం ఎరువులు తయారు చేసే విధానాన్ని జెడ్పీయన్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు తెలియజేశారు 10 కేజీల ఆవు పేడ , 1 లీ ఆవు మూత్రం, ఒక కేజీ బెల్లం, ఒక కేజీ పప్పు దినుసుల పొడి 200 లీటర్ల నీరు ఒక డ్రమ్ములో పోసి కలియబెట్టి నాలుగు రోజులు అనంతరం వరి పొలంలో ఉపయోగించగా పంటకు ఉపయోగపడే భూమిలో ఉండే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంట ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. పంట దిగుబడి కూడా పెరగడంతోపాటు బహిరంగ విపనిలో సేంద్రియ ఎరువుల ద్వారా పండిన పంటకు అధిక రేటు రైతులకు వచ్చే అవకాశం ఉంది అన్నారు. సేంద్రియ ఎరువులు వాడడం వల్ల ఖర్చు తగ్గి ఆదాయం పెరగడంతోపాటు భూమి కూడా సారవంతమై పంటల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అని తెలిపారు. రసాయనిక ఎరువులు ఉపయోగించడం వల్ల ఖర్చులు పెరగడంతో పాటు భూమి మరియు వాతావరణ కాలుష్యం ఏర్పడి రానున్న రోజు వీటి ప్రభావం పంటలపై పడి ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. మానవులపై కూడా ప్రభావం ఎక్కువగా ఉంటుందని రైతులకు తెలియజేశారు. రైతు సోదరులు దీనిని గుర్తించి సేంద్రియ ఎరువుల వైపు ముగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎన్ఎఫ్ ఏఈఓ శ్రీనివాసరెడ్డి గ్రామ వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కార్యకర్తల జోలికి వస్తే పుట్టగతులుండవ్ జగన్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
అంగన్వాడి అక్రమ అరెస్టులకు నిరసనగా . బుధవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన భాగంగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, శివ బాలకృష్ణ, తిరుపాలమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది.ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ సెంటర్ అసోసియేషన్ అసోసియేషన్ గా కనీస వేతనం 26000 ఇవ్వాలా రిటర్మెంట్ 62 సంవత్సరాల కి ఇవ్వాలా రిటర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలా రిటర్మెంట్ తర్వాత పింఛన్ ఇవ్వాలా మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా గుర్తించాలా పక్క రాష్ట్రం పక్క రాష్ట్రంలో ఇచ్చే విధంగా ఇంకా అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వాలా 2017 నుంచి టీఏడీఏలు ఇవ్వాలా సూపర్వైజర్ పోస్టులు వయసుతో వయస్సు నిమిత్తం లేకుండా ఇవ్వాలా ప్రమోషన్స్ కల్పించాలాలి, ఈ కార్యక్రమంలో అంగన్వాడి అసోసియేషన్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ సుగుణమ్మ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వసుంధర దేవి,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ తిరుపాలమ్మ,ఆళ్లగడ్డ నియోజకవర్గ కార్యదర్శి సీతమ్మ మరియు అంగన్వాడి మరియు మినీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి.

**-మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి .**



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 27:
టిడిపి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన టిడిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులకు,బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జీ లు,క్లస్టర్లకు కార్యకర్తలకు టిడిపి పాలన పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి అభివృద్ధి, సంక్షేమంతో భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని అన్నారు.మండల, గ్రామ స్థాయిలో బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జీలు, క్లస్టర్లు పూర్తిస్థాయిలో టీడీపీ విజయానికి కృషి చేయాలని వారుపిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ మరింత బలోపేతం చేయాలన్నారు. అలాగే చంద్రబాబు అరెస్టుపై, చంద్రబాబు భవిష్యత్తులో అమలు జరగబోయే వ్యూహంపై చర్చించారు. రానున్న ఎన్నికలలో టీడీపీ గెలుపు కోసం ప్రతి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మహానంది మండలం టిడిపి అధ్యక్షులు ఉల్లి మధు, మహానంది ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, టిడిపి మండల నాయకులు క్రాంతి యాదవ్, ఆర్ ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష, కాకర్ల శివ, శీను, మహేశ్వర్ రెడ్డి, మండల టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీచ్ లో అందాల ఆరబోతతో మత్తెక్కిస్తుంది

ఈమె బీచ్ ఫోటోల్లో థైస్ ను ఎక్స్ పోజ్ చేయడంతో పాటు క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది. 2016 లో స్వర్గరాజ్యం సినిమా తో మలయాళ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. ఈ అమ్మడు ఆ తర్వాత తమిళ్, తెలుగు భాషా చిత్రాల్లో కూడా నటించి మెప్పించింది. అందాల ఆరబోత విషయం లో ఈ అమ్మడి తనకు తానే సాటి అన్నట్లుగా ఓ రేంజ్ అందాల ఆరబోత చేసింది. తాజాగా మరోసారి బీచ్ లో ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈమె బీచ్ ఫోటోల్లో థైస్ ను ఎక్స్ పోజ్ చేయడంతో పాటు క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది. ఈ రేంజ్ లో అందాల విందు చేసినా కూడా పాపం అమ్మడికి ఆఫర్లు లేవు అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తున్న ఈ అమ్మడికి ముందు ముందు అయినా స్టార్ హీరోలు లేదా స్టార్ ఫిల్మ్ మేకర్స్ నుండి పిలుపు దక్కే అవకాశాలు ఉన్నాయి. కాస్త జాగ్రత్తగా కెరీర్ ప్లాన్ చేసుకుంటే ముందు ముందు ఈ అమ్మడు వరుసగా పలు భాషల్లో నటించే అవకాశాలు దక్కించుకోవచ్చు. తెలుగు లో ఈ అమ్మడికి ఒకటి రెండు ఆఫర్లు వచ్చినా కూడా పెద్దగా అవి సక్సెస్ అవ్వలేదు. అయినా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కారణంగా వైరల్ అవుతూనే ఉంది. ఫోటోల కారణంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది



## పొట్టి నిక్కరులో అషు హై గ్లామర్ డోస్..!

జిమ్ లో పొట్టి నిక్కర్ వేసుకొని సెల్ఫీలు దిగింది. ఆ ఫోటోలను తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. అవి ఇప్పుడు ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. యంగ్ బ్యూటీ అష్షు రెడ్డికి పరిచయం అవసరం లేదు. జూనియర్ సమంతగా గుర్తింపు సంపాదించింది ఈ బ్యూటీ. ఆ క్రేజ్ తోనే మొదట బిగ్ బాస్ సీజన్ 3లో అడుగుపెట్టింది. అయితే, అప్పుడు చాలా బొద్దుగా ఉండటం, పెద్దగా ఆట ఏమీ ఆడకపోవడంతో ఎక్కువ కాలం షోలో ఉండలేకపోయింది. అయితే, అక్కడి నుంచి వచ్చిన తర్వాత సడెన్ గా సన్నజాజి తీగలా మారిపోయింది. అలా మారిన తర్వాత టీవీ షోలు చేయడం మొదలుపెట్టింది. కొన్ని షోలకు యాంకరింగ్ కూడా చేసింది. పలు సినిమాల్లో కూడా నటించింది. అయితే, అక్కడ కూడా పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ, తన ఫ్రెండ్ అరియానా బాటలో నడిచింది. రామ్ గోపాల్ వర్మ తో కలిసి పలు ఇంటర్వ్యూలు చేసింది. ఆ ఇంటర్వ్యూల్లో పొట్టి దుస్తులు ధరించడంతో పాటు, ఆర్జీవీతో కలిసి చాలా బోల్డ్ గా ఇంటర్వ్యూ చేసింది. ఆమె దుస్తుల దగ్గర నుంచి, ఆమెను ఆర్జీవీ పొగడటం చాలా మందికి నచ్చలేదు. ఈ వీడియోలు వైరల్ అయిన తర్వాత ఆమెకు మరోసారి బిగ్ బాస్ లో ఛాన్స్ వచ్చింది. బిగ్ బాస్ ఓటీటీలో ఎక్కువ కాలమే కొనసాగింది. ఇక అక్కడి నుంచి వచ్చిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎక్కువగా బికినీలు, క్లీవేజ్ షో చేస్తూ ఉంటుంది. తాజాగా జిమ్ వేర్ లో కనిపించింది. జిమ్ లో పొట్టి నిక్కర్ వేసుకొని సెల్ఫీలు దిగింది. ఆ ఫోటోలను తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. అవి ఇప్పుడు ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల టాలీవుడ్ లో డ్రగ్స్ వ్యవహారం బయటకు రాగా, అందులో ఆమె పేరు వినపడింది. అయితే, తనకు ఆ డ్రగ్స్ కేసుతో ఎలాంటి సంబంధం లేదు అని ఆమె క్లారిటీ కూడా ఇవ్వడం గమనార్హం



## అందాల బాంబ్ పేల్చిన సీరియల్ నటి

జ్యోతి రాయ్ బుల్లి తెరపై పద్ధతి అయిన చీర కట్టులో కనిపించి చూడగానే నమస్కారం పెట్టాలి అనిపించేంత సంస్కారంతో కనిపించింది. ఒకప్పుడు హీరోయిన్స్ మాత్రమే అందాల ఆరబోత చేసేవారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని సీరియల్ హీరోయిన్స్.. సోషల్ మీడియా సెలబ్రిటీస్ ప్రతి ఒక్కరు కూడా అందాల ఆరబోత చేస్తూ నెటిజెన్స్ కి కన్నుల విందు చేస్తున్నారు. తాజాగా గుప్పెడంత మనసు నటి తన అందాలతో కనుల విందు చేసింది. జ్యోతి రాయ్ బుల్లి తెరపై పద్ధతి అయిన చీర కట్టులో కనిపించి చూడగానే నమస్కారం పెట్టాలి అనిపించేంత సంస్కారంతో కనిపించింది. కాని సోషల్ మీడియాలో మాత్రం బాలీవుడ్ హీరోయిన్స్ కూడా తన ముందు దిగదుడుపే అన్నంతగా అందాల ఆరబోత చేస్తూ అందరికీ షాక్ ఇచ్చింది. ఈ రేంజ్ అందాల ఆరబోత కేవలం స్టార్ హీరోయిన్స్ కి మాత్రమే సాధ్యం అన్నట్లుగా కొందరు కామెంట్ చేస్తుంటే మరి కొందరు మాత్రం బుల్లి తెరపై ఎంతో పద్ధతిగా కనిపించి సోషల్ మీడియాలో మరి ఇంత విచ్చలవిడిగా అందాల ఆరబోత అవసరమా అన్నట్లుగా కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి బుల్లి తెర, సోషల్ మీడియా రెండు విభిన్నమైన ప్లాట్ఫార్మ్ లో అందాల ఆరబోత విషయంలో పూర్తి వైవిధ్యాన్ని కనబరుచుతున్న నటి జ్యోతి రాయ్ ఇతర నటిమనులకు ఆదర్శం అనడంలో సందేహం లేదు. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తే ముందు ముందు సినిమాల్లో కూడా హీరోయిన్ గా లేదా ఐటమ్ సాంగ్స్ లో అవకాశాలు వచ్చాయి వీలుంది.




## టైగర్ పిల్లకు.. హిట్టొస్తే ఆగేనా..



తాజాగా, బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను షేర్ చేసింది. ఆ నలుపు రంగు డ్రెస్ లో పద్ధతిగా కనపడుతూనే, తన క్లీవేజ్ అందాలు కనిపించేలా, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ తెలుగులో రెండు సినిమాలు చేసింది. కానీ, ఇక్కడ స్టార్ హీరోయిన్ రేంజ్ కి అందుకోలేకపోయింది. ఇప్పుడు ఆమె చెల్లెలు నుపుర్ సనన్ టాలీవుడ్ లో సత్తా చాటడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం నుపుర్ సనన్ మాస్ మహారాజా రవితేజ సరసన టైగర్ నాగేశ్వరరావు మూవీలో నటిస్తోంది. ఈ మూవీపై మంచి అంచనాలే ఉన్నాయి. కచ్చితంగా ఈ మూవీ తో రవితేజ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటాడనే నమ్మకంతో ఉన్నాడు. కాగా, ఈ మూవీ కనుక హిట్ అయితే, హీరోయిన్ నుపుర్ సనన్ కెరీర్ కి ఇక తిరుగులేనట్లే. ఎందుకంటే, అందంలో నుపుర్ తన అక్క కృతికి ఏ మాత్రం తీసిపోదు. రీసెంట్ గా మూవీ నుంచి ఓ పాట విడుదల చేయగా, అందులోనూ నుపుర్ చాలా అందంగా కనపడింది. దీంతో, ప్రస్తుతం అందరి కళ్లు నుపుర్ మీదే ఉన్నాయి. మూవీకి పాజిటివ్ టాక్ వస్తే, ఆఫర్లు క్యూ కట్టడం ఖాయం. ప్రస్తుతం టాలీవుడ్ లో శ్రీలీల జోరు నడుస్తోంది. ఆ తర్వాతి స్థానాన్ని నుపుర్ అందుకుంటుందో లేదో చూడాలి. ఇక, సోషల్ మీడియాలో కూడా నుపుర్ చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా, బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను షేర్ చేసింది. ఆ నలుపు రంగు డ్రెస్ లో పద్ధతిగా కనపడుతూనే, తన క్లీవేజ్ అందాలు కనిపించేలా, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఊపిరి ఉన్నంత వరకు ఓటమి ఒప్పుకోడు ఇక, టైగర్ నాగేశ్వరరావు మూవీ విషయానికి వస్తే, స్టూవర్టుపురం గజదొంగ టైగర్ నాగేశ్వరరావు జీవితం సినిమా తీయాలని చాలా మంది చాలా సార్లు అనుకున్నారు. ఎట్టకేలకు మాస్ రాజాతో అది పూర్తౌతోంది. ఈ సినిమాకు వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని ఐదు భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదల చేయనున్నారు. గజదొంగగా రవితేజ లుక్ ఆకట్టుకుంది. ఆయన కళ్లల్లో ఇంటెన్సిటీ క్లియర్ గా కనపడుతోంది. రావణాసుర ప్లాప్ తో ఉన్న రవితేజ కు ఈ సినిమా హిట్ అవ్వడం చాలా అవసరం. ఆ హిట్ ఈ సినిమా అందిస్తుందనే ఆశతో చిత్ర బృందం ఉంది. దసరా కానుకగా టైగర్ నాగేశ్వరరావు అక్టోబర్ 20న విడుదల కానుంది.